# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

వెయిలీ. కామ్

గురువారం

26.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## శ్రీనివాస్‌రెడ్డి పదవీకాలం పొడిగింపు

### మీడియా అకాడమీ చైర్మన్‌గా మరో రెండేండ్లు..



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్‌రెడ్డి పదవీకాలాన్ని ప్రభుత్వం మరో రెండేండ్లపాటు పొడిగించింది. ఈ మేరకు బుధ వారం ఉత్తర్వులు జారీచేసింది. 2024 ఫిబ్రవరి 26న రెండేండ్ల కాలానికి మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. మంగళవారంతో ఆయన పదవీకాలం ముగిసిన నేపథ్యంలో మరో రెండేండ్లపాటు పొడగించింది.

## 28 నుంచి హెచ్‌పీవీ టీకా

**14 ఏళ్లు నిండిన 15 ఏళ్లలోపు బాలికలకు టీకా**

**ఆ వయసున్న బాలికలు 3.3 లక్షల మంది**

**అందులో 1.45 లక్షల మందికి తొలిదశలో టీకా**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కార్యక్రమం**




**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :**

దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా వేసే కార్యక్రమం ఈనెల 28న ప్రారంభం కానుంది. జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించను న్నారు. 14 ఏళ్ల వయసు నిండి, 15వ ఏట అడుగుపెట్టిన బాలికలకు ఈ టీకా వేస్తారు. తెలంగాణలో ఈ వయసు బాలికలు 3.30 లక్షల మంది ఉన్నారు. తొలిదశలో ఇందులో 1.45 లక్షల మందికి టీకా వేయనున్నట్టు వైద్యారోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. మహిళల్లో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం దేశవ్యాప్తంగా ఈ టీకాల కార్యక్రమాన్ని చేపట్టింది. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాలిక రక్షణ ఉంటుంది. నిజానికి మన దేశ మహిళల్లో ఎక్కువగా వస్తున్న క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండోది. తెలంగాణలో ప్రతీ లక్ష మంది మహిళల్లో 12.1 మంది దీని బారినపడుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. హెచ్‌పీవీ టీకా కార్యక్రమం కోసం మార్చి మొదటి నుంచి మే వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నారు. వ్యాక్సినేషన్‌లో భాగంగా సింగిల్ షాట్ గార్డాసిల్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బాలికల చేతికి వేయనున్నారు. ఇందుకోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే టీకాలు ఇవ్వనున్నామని.. ఇంటి వద్దకు కూడా ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు.

# విశ్రాంత ఉద్యోగుల అరిగోస



**బెనిఫిట్స్ అందక అవస్థలు..వైద్యం కోసం అప్పులు**

**చివరి దశలో మానసిక వేధనలో మాజీ ఉద్యోగులు**

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూపులు**

**వెంటనే సమస్యను పరిష్కరించాలంటూ వేడుకోలు**

**వాస్తవం : హైదరాబాద్:**

ఉద్యోగ విరమణ తరువాత బెనిఫిట్స్ అందక మాజీ ఉద్యోగులు అరిగోసపడుతున్నారు. చాలామంది అనారోగ్యంతో బాధ పడుతున్న ఘటనలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అనారోగ్యంతో బాధ పడుతున్న విశ్రాంత ఉద్యోగులు లక్షల్లో అప్పు చేసి వైద్యం చేయించుకుంటున్నారు.ు. బెనిఫిట్స్ ఎప్పుడొస్తాయోనని నెలలుగా ఎదురుచూపులతో కాలం గడుపుతున్నారు.ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అందక ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 65 మంది ఉద్యోగులు ప్రాణాలు విడిచినట్లుగా వార్తలు వస్తున్నాయి.అనేక ఒత్తిళ్లు,ఇబ్బందుల నడుమ ఉద్యోగంలో ఉన్నన్నాళ్లు అనేక అగచాట్లతో సతమతం అయిన ఉద్యోగులు విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడు పుదామనుకుంటే వారికి రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదు. దీంతో అనారోగ్య సమస్యలకు వైద్యం చేయించుకోవాలంటే అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.అదేవిధంగావిశ్రాంత బెనిఫిట్స్ అందితే తమ పిల్లల భవిష్యత్‌కు ఎంతో కొంత ఆ డబ్బు ఉపయోగప డుతుందని ఆశించిన లక్షలాది మంది ఉద్యోగుల ఆశలు ఆవిరవుతున్నాయి.దీంతో మా బెనిఫిట్స్ మాకు ఇవ్వండి మహాప్రభో అని వేడుకుంటున్నా..ఆ మొర ఆలకించే నాథుడే కరువయ్యారు.జయశంకర్ భూపాలపల్లిలో చిన్నయ్య జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. పేగు క్యాన్సర్‌తో బాధపడుతూ తనకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వెలుగులోకి వచ్చింది.తన వైద్యం కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని,తనకు రావాల్సిన విశ్రాంత ఉద్యోగ బెనిఫిట్స్ అందించి ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన మొరపె ట్టుకున్న విషయం చర్చ నీయాంశంగా మారింది.తాజాగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో మరో ఘటన వార్తల్లోకి వచ్చింది.విశ్రాంత ఎస్సై సొన్నాయిల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని చాగల్లుకు చెందిన సొన్నాయిల శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఈయన 36 ఏండ్లు పోలీస్ శాఖలో సేవలందించి నిరుడు జూన్ నెలలో వర్ధన్నపేట ఎస్సైగా ఉద్యోగ విరమణ పొందారు. బెనిఫిట్స్ రూ.65 లక్షలు రావాల్సి ఉన్నది. వీటి కోసం ఎనిమిది నెలలుగా ఎదురు చూస్తున్నారు. శ్రీనివాస్ కాలికి ఇటీవల సెప్టిక్ కావడంతో 20 రోజుల క్రితం వైద్యులు అతడి కుడి కాలిని మోకాలి వరకు తొలగించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆరు నెలలుగా కాలు సెప్టిక్‌తో అవస్థ పడుతున్నారు. సుమారు రూ.25 లక్షల వరకు అప్పు చేసి చికిత్స చేయిం చుకున్నారు. ఎస్సైగా హూందాగా బతికిన తాను ఇప్పుడు నానా ఇబ్బం దులు పడుతున్నానని తెలిపారు. ప్రతి నెలా వచ్చే పెన్షన్‌లో సగానికిపైగా వడ్డీలకే సరిపోతున్నదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బెనిఫిట్స్ అందజేసి ఆదుకోవాలని కోరారు.ఉద్యోగుల విశ్రాంత బెనిఫిట్స్ వెంటనే అందించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించే ఆర్థిక వనరులు లేకనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును పెంచినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.ఉద్యోగులకు రిటైర్ అయిన వెంటనే వారికి రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా బాండ్ల రూపంలో అందించే సంస్కృతిని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వచ్చింది.ఇప్పుడు అదేవిధానాన్ని రేవంత్ సర్కార్ కూడా కొనసాగిస్తోంది.అందుకే విశ్రాంత ఉద్యోగుల బెనిఫిట్స్ విషయంలో ఇరుపార్టీలు గట్టిగా మాట్లాడలేక పోతున్నాయనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే విశ్రాంత ఉద్యోగుల బెనిఫిట్స్ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సర్కార్‌ను నిలదీస్తం

**మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ ..**

**రిటైర్డ్ డీడబ్ల్యూవో చిన్నయ్యకు పరామర్శ**



రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సర్కార్‌ను నిలదీస్తామ ని శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తెలిపారు. పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న రిటైర్డ్ డీడబ్ల్యూవో చిన్నయ్యను బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో పరామర్శించారు. జయశంకర్ భూపాలపల్లిలో చిన్నయ్య జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. పేగు క్యాన్సర్‌తో బాధపడుతూ తనకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తూ ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న విషయం తెల్సిందే.

## 'ఆపరేషన్ క్రాక్‌డౌన్'కు శ్రీకారం:డీజీపీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 :** సైబర్ క్రైం మోసాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆపరేషన్ క్రాక్‌డౌన్‌కు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. ఈ ఆపరేషన్ బుధవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. బుధవారం నిర్వహించిన ఆపరేషన్‌లో 16 జిల్లాల్లో 137 బ్యాంకుల్లో 1,888 అనుమానాస్పద అకౌంట్లను గుర్తించినట్టు తెలిపారు. గోదావరి పుష్కరాలకు పటిష్ట భద్రత కల్పించాలని ఆయా జిల్లాల పోలీసు అధికారులను రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యార్‌తో కలిసి వివిధ జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ పోలీస్ శాఖ అతిథ్యమిస్తున్న 74వ బీఎన్ ముల్లిక్ మెమోరియల్ ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్-2026 ఏర్పాట్లపై డీజీపీ శివధర్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.






## భారత్‌కు చావోరేవో

### నేడు జింబాబ్వే పోరు



**చెన్నై:** టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. సెమీఫైనల్ బెర్తు దక్కించుకోవాలంటే తప్పక గెలువాల్సిన స్థితిలో టీమ్‌ఇండియా కొట్టుమిట్టాడుతున్నది. ఇప్పటికే దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమితో సెమీస్ అవకా శాలను క్లిష్టం చేసుకున్న సూర్య కుమార్ యాదవ్ సేన..గురువారం జింబాబ్వేతో కీలక పోరులో తలపడనుంది. మెగా టోర్నీలో ముందంజ వేయాలంటే మిగతా జట్ల గెలుపు, ఓటములపై ఆధారపడాల్సిన పరిస్థితి కొని తెచ్చుకున్న టీమ్‌ఇండియా ముందంజ వేయాలంటే పోరాడాల్సి ఉంది. పొట్టి ఫార్మాట్‌లో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ డిఫెండింగ్ చాంపియన్‌గా ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన భారత్ అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోతున్నది.మెగా టోర్నీకి ముందు మన బ్యాటర్లు పరుగుల వరద పారిస్తూ భారీ స్కోర్లు నమోదు చేయగా, ప్రస్తుతం ఘోరంగా తడబడుతున్నారు. అలవాటైన సొంత ఇలాఖాలో పిచ్‌లపై పరుగులు సాధించడంలో ఆపసోపాలు పడుతున్నారు.

## ఇజ్రాయెల్ పర్యటనకు ప్రధాని మోదీ

**ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం పెంపే లక్ష్యం**



భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు బయల్దేరారు. ఆయన ఇజ్రాయెల్‌లో రెండు రోజులపాటు పర్యటిస్తారు. దీనికోసం బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్ బయల్దేరారు. ఇది ప్రధానిగా ఇజ్రాయెల్‌కు రెండో పర్యటన. చివరగా 2017లో మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ పర్యటన ఉపయోగపడనుంది.ఈ పర్యటన సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సమావేశమవుతారు. ఇది నెతన్యాహు ఆహ్వానం మేరకు సాగుతున్న పర్యటన. రక్షణ, వ్యవసాయం, కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, వ్యాపారం, పెట్టుబడులు, వాటర్ మేనేజ్‌మెంట్, కల్చరల్ ఎక్స్ఛేంజ్ వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు కుదరనున్నాయి.

## యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు




**హైదరాబాద్ :** నా అన్వేషణ ఫేమ్, ప్రముఖ యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. గత ఏడాది పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నటి కరాటే కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా అన్వేష్ హిందూ దేవతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అసభ్యకరంగా వీడియోలు విడుదల చేశారని కరాటే కళ్యాణి సదరు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అప్పట్లోనే ఆయనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తాజాగా దర్యాప్తును వేగవంతం చేశారు. విశాఖపట్నానికి చెందిన అన్వేష్ ప్రస్తుతం విదేశాల్లో ఉంటూ తన యూ ట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తున్నారు. ఆయన దేశం వెలుపల ఉండటంతో విచారణ నిమిత్తం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. దీనివల్ల ఆయన ఏ విమానాశ్రయంలో దిగినా విమానాశ్రయ అధికారులు వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించే అవకాశం ఉంటుంది.

# చిన్న కాళేశ్వరం కాలువ సర్వేను అడ్డుకున్న బయ్యారం రైతులు

**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతిపాదిత చిన్న కాళేశ్వరం కాల్వ నిర్మాణం పనుల కోసం అధికారులు చేపట్టిన సర్వే ఉద్రిక్తతకు దారి తీసింది. కాలువ నిర్మాణానికి సంబంధించిన సర్వే నిర్వహించేందుకు వచ్చిన అధికారులను గ్రామస్తులు, రైతులు అడ్డుకుని తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తమకు ఉన్నది కొద్దిపాటి వ్యవసాయ భూమి మాత్రమేనని, అదే తమ కుటుంబాల జీవనాధారమని తెలిపారు. ఆ భూముల మీదుగా కాలువ నిర్మాణం చేపడితే సాగు పూర్తిగా దెబ్బతింటుందని, తమ బతుకులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా సాగు చేస్తున్న సారవంతమైన భూములను కోల్పోతే తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొన్నారు.కాలువ నిర్మాణానికి ముందు రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడం లేదని, సరైన సమాచారం ఇవ్వకుండా సర్వేలు నిర్వహించడం సరికాదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. భూముల స్వాధీనం, పరిహారం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు సర్వే పనులు కొనసాగించనివ్వమని హెచ్చరించారు.రైతుల నిరసనతో సర్వే పనులు నిలిచిపోయాయి. అనంతరం అధికారులు గ్రామస్తులతో మాట్లాడి విషయాన్ని పై అధికారుల



దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. సమస్యపై ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# కమ్మెర ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలి

**- ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**

నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కుల వివక్షతో రజక కులానికి చెందిన చంద్రకళ ఆమె రెండు నెలల పసిపాపపై దాడి జరిగి పసిపాప మరణించిందని అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ మాట్లాడుతూ... ఈ ఘటనకు కారణమైన ముత్యం రెడ్డి, తుకారాం రెడ్డి, ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి సతీష్ రెడ్డి, కూపెందర్ రెడ్డి తదితరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు ఆదాస్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కొల్తూరు మల్లేష్, కొక్కొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నర్సింగరావు, బస్వాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చర్ల టు భద్రాచలం ప్రయాణం నరకమే

**ఊరు దాటినా ఇల్లు చేరని ప్రాణాలు**

**దుమ్ము ధూళి వలన శ్వాస కోస వ్యాధులు**

**బరితెగించిన ఇసుక రీచ్ నిర్వాహకులు**

**చర్ల : వాస్తవం**

చర్ల టూ భద్రాచలం రోడ్డు ప్రయాణం ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది ఊరు దాటినా ఇల్లు చేరని ప్రాణాలు అనే పరిస్థితి నెలకొన్నది ఇసుక లారీల రాకపోకలతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు ఇసుక లారీల అతివేగం, మితిమీరిన లోడ్, మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ముఖ్యంగా చర్ల భద్రాచలం ప్రధాన రహదారి గుండా ఈ సమస్య తీవ్రంగా ఉంది. లారీల నుండి పడే ఇసుక వల్ల ద్విచక్ర వాహనదారులు జారిపడటం, దుమ్ము ధూళితో శ్వాసకోశ సమస్యలు, రోడ్లు దెబ్బతినడం, గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు సర్వసాధారణంగా మారాయి.

ఈ మధ్యకాలంలో ఇసుక లారీల వలన అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి, చర్ల మండలానికి చెందిన మహిళ దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు అడ్డరోడ్డు వద్ద లారీ ప్రమాదానికి గురై అతి ఘోరంగా చనిపోయింది, నాయకులు గాని ప్రజాప్రతినిధులు గాని స్పందన లేకపోవడం చాలా బాధాకరం, చీకటి పడిందంటే భద్రాచలం నుంచి చెర్ల వరకు వెళ్లాలన్న చర్ల నుంచి భద్రాచలం వెళ్లాలన్నా ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. దీంతో రోడ్డు ఎక్కిన వారు ఇంటికి చేరుకుంటేనే ప్రాణాలతో ఉన్నట్టు లెక్కనే భావించే పరిస్థితి నెలకొన్నది చీకటి పడిందంటే ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్న బయట నుంచి ఊరికి రావాలన్న దూరం ఎక్కువ భారమైన పరిస్థితి మరో మార్గం కూడా లేదు అంటున్నారు

చర్ల మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలు పల్లె వాతావరణంతో పచ్చని పొలాల మధ్య ఎంతో ఆహ్లాదకరంగా వ్యవసాయం చేసుకుంటూ, జీవించే పల్లె ప్రజలకు ఇసుక రీచ్ నిర్వాహకులు ఊర్లను వల్లకాడుగా మారుస్తున్నారు. గోదావరి ప్రాంతాన ఉన్న పాపానికి ఆ ఊరి ప్రజలు ఇసుకరీచ్ నిర్వహణ దాష్టికానికి బలైపోతున్నారు ఇసుఖ రవాణా చేస్తున్న లారీల హారన్ల మోతలతో పల్లెలు ఉలిక్కి పడుతుండగా ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజా ధనంతో వేసిన రోడ్డు ధ్వంసం అవుతున్నాయి ప్రమాదకరంగా మారిన రోడ్లపై జనం ప్రాణాలు అర చేతుల్లో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు చేస్తున్నారు.

ఇసుక లారీల దుమ్ము దూళితో ఆ ఊరికి దారిని మూసేసినట్లుగా పరిస్థితి దాపరించడంతో మేము ఎలా బ్రతకాలి అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మునిపెన్నడూ లేని విధంగా ఇసుక ర్యాంపుల నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకొని గ్రూపులుగా ఏర్పరచుకొని, మహిళా సంఘాల ద్వారా ఊరికి ఒక ర్యాంపును సృష్టిస్తూ, గిరిజనుల మధ్య గిరిజన సంఘాల మధ్య మహిళా సంఘాల మధ్య చిచ్చులు పెడుతూ, వారి స్వలాభాల కోసం ర్యాంపులను సృష్టిస్తూ సహజ సంపదను దోచుకుంటున్నారు.

ఇసుక ర్యాంపుతో ధ్వంసమైన రోడ్లు, పచ్చని పొలాలు దుమ్ము కారణంగా దిగుబడి తగ్గి, రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, చర్ల నుండి ప్రయాణించిన మండల ప్రజలు ప్రమాదలకు గురవుతున్నారు. కాగా కొంతమంది ప్రాణాలు సైతం కోల్పోయిన ఘటనలు లేకపోలేదు కొంతమంది గాయపడి అంగ వైకల్యంతో ప్రత్యక్ష సాక్షంగా మిగిలి ఉన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు డిమాండ్ మేరకు నూతనంగా చర్ల మండలానికి భద్రాచలం ప్రాంతాల నుంచి 55 కిలోమీటర్ల పొడవునా ప్రభుత్వం లక్షలు వెచ్చించి చిన్న చిన్న మరమ్మత్తులు వేసింది రోడ్డు వేసిన మూడు నెలలు కూడా గడవకముందే ఇసుక లారీల రవాణాతో రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. దీంతో ఈ దారిపై ప్రయాణం చేసేది ఎలా అని ప్రజలు పాలకులను ప్రశ్నిస్తున్నారు. మా ఊరి నుంచి కోట్ల విలువ చేసే సహజ సంపదను దోసుకు వెళ్తున్న నిర్వాహకులు ప్రజా ప్రభుత్వ ధనం



తో నిర్మాణం చేసిన రోడ్డును సైతం ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇసుక రీచ్ల నుంచి ఇసుకను తరలించేందుకు వచ్చే లారీలతో ప్రజలు బయట ప్రయాణం చేయాలంటే ఏ క్షణాన ఏం జరుగుతుందో అని భయపడుతున్నారు.

గ్రామంలోనే కాదు గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి చెర్ల నుంచి భద్రాచలం వరకు రోడ్డు ఇరువైపులా లారీలు నిలిపి ఉండడంతో ఊరులోకి వెళ్లాలంటే దారిలేని పరిస్థితి నెలకొంది ఇసుకచ్ నిర్వాహకులు ఇసుక లారీల కోసం వారికి స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా అది విస్మరించడంతో ఇసుకను తగిలించేందుకు వచ్చే లారీలు అన్నీ కూడా రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తున్నారు దీంతో ఎదురుగా మరో వాహనం వస్తే ఇక ఆగిపోవాల్సిందే అది ద్విచక్ర వాహనదారులు అయితే తమ వాహనాన్ని వదిలి రోడ్డు దిగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినా స్థానిక ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో లారీలతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన చేసి అడ్డుకున్న ప్రజాప్రతినిధులు ఇప్పుడు నోరు మెదపకపోవడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపులారీలతో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు దృష్టికి తీసుకెళ్తే అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంగా ఉండటమే మేము చేసుకున్న పాపమా అని పాలకులను ప్రశ్నిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శ్యామలకు రూ.20 వేల ఆర్థిక సహాయం

- ఆపన్న హస్త మిత్ర బృందం 120వ సేవా కార్యక్రమం
- మందుల ఖర్చుల కోసం నగదు అందజేత
- దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి

వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :



గజ్వేల్ పట్టణం ఆపన్న హస్త మిత్ర బృందం కార్యాలయం వద్ద బృందం 120వ సేవా కార్యక్రమం నిర్వహించారు. కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న మహిళకు మందుల ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చుంచనకోట శ్యామల (40)కు పదేళ్ల క్రితం రెండు కిడ్నీలు పనిచేయకుండా పోయాయి. ఆమె భర్త ఎల్లాగౌడ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ చికిత్స చేయించారు. రెండేళ్లకు పైగా దయాలసిస్ చేయించగా, కుటుంబంపై భారీ భారం పడింది. 2020లో శ్యామల తల్లి నర్సమ్మ కిడ్నీ దానం చేయడంతో మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఇందుకోసం కుటుంబానికి ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఎకర న్నర అమ్మకానికి పెట్టి చికిత్స ఖర్చులు తీర్చారు. ప్రస్తుతం శ్యామల ఒకే కిడ్నీతో జీవనం సాగిస్తోంది. ప్రతి నెలా మందుల కోసం సుమారు రూ. 30 వేల వరకు ఖర్చవుతుండటంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది అన్ని తెలిపారు. ఇటీవల మందులు సమయానికి అందక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. మిగిలిన అర ఎకరం భూమి చెరువు నీటిలో మునిగిపోతుండటంతో విక్రయించలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలోని పెంకుటిల్లు దెబ్బతినడంతో ప్రస్తుతం అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వారి దయనీయ పరిస్థితి తెలుసుకున్న ఆపన్న హస్త మిత్ర బృందం అధ్యక్షుడు పాశికంటి బాలచంద్రం ఆధ్వర్యంలో రూ.20 వేల నగదు అందజేశారు. మరెవరైనా సహాయం చేయాల నుకుంటే 9346255858, 63000 77903 నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షుడు కొలిచెల్మే స్వామి, సభ్యులు రాణి, రాజు, మహేష్, శ్రీకాంత్, రాం రెడ్డి, విజయ్, బిక్షపతి, ధనరాజ్, కరుణాకర్, వెంకటేష్, మంగలి సాయి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

దాడికి పాల్పడిన పెత్తందారులపై అట్రాసిటీ కేసు పెట్టాలి
సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

వాస్తవం : సంగారెడ్డి



నాగర్‌కర్నూల్ తాడూర్ మండలం కుమ్మెర జాతరలో 2నెలల పసిబిడ్డను కాలుతో తన్ని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో రజకులు, దళితులపై పాశవికంగా దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసు, అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గు పడేలా ఉన్నదని అన్నారు. పెత్తందారులు బాధిత కుటుంబ సభ్యులను చిత్ర హింసలు పెడుతున్నా పోలీస్ ప్రేక్షక వహించారని అన్నారు. నిందితులను వదిలిపెట్టి,బాధితులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐ,ఎస్ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న గ్రామ సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి సిపిఎం పోరాటం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యంయాదగిరి, నాయకులు అశోక్, రమేష్ గౌడ్, ఆశన్న గౌడ్,మంజుల,సతీష్, అర్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 1వ వార్డులో మురికి కాలువల సమస్యల పరిశీలన

- తక్షణమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ హామీ

వాస్తవం: గజ్వేల్ ఆర్ సి : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో నెలకొన్న మురికి కాలువల సమస్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్, స్థానిక కౌన్సిలర్ మమతా పోచయ్య తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులోని పలు వీధుల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికుల విన్నపం మేరకు చైర్‌పర్సన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వెంటనే మురికి కాలువలను శుభ్రం చేసే పనులను ప్రారంభించారు. వార్డులో ఉన్న డ్రైనేజీ సంబంధిత చిన్నపాటి మరమ్మతులను త్వరలోనే పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు



బాకీ స్వామి, నీరుడి స్వామి, పొన్నాల కుమార్, పాములపర్తి స్వామి, ఎర్రవల్లి రాజు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.....పదో తరగతి పరీక్షలు మార్చి 14 వ తేది నుంచి ఏప్రిల్ 15 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించాలని తెలిపారు.ఈసమావేశంలో జిల్లా ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకళాకారులకు హామీల అమలుకు సబ్ కమిటీ ఏర్పాటు హర్షనీయం

రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి



వాస్తవం: వేములవాడ

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ కళాకారుల హామీ అమలుకు సబ్ కమిటీ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి హర్షం వ్యక్తం చేశారుతెలంగాణ ఉద్యమ కారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ...కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా మని నిజామాబాద్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జి.వి వేకెంకటస్వామి, దుదిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రికి చెప్పడం జరిగినది.దీనికి సానుకూలంగా స్పందించారని ఈ నెలలోనే ఉద్యమ కారులను గుర్తించడానికి సబ్ కమిటీ వేస్తారని ప్రకటన చేయడం హర్షనీయమని అన్నారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు, వెన్నమల్ల వెంకటేష్, ఉద్యమకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య, నేరెళ్ల తిరుమల్ గౌడ్, కళా సంస్థల అధ్యక్షులు సవనపల్లి శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు వరాల దేవయ్య, నృత్య కళానికేతన్ అధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు, గంగా శ్రీకాంత్, మానువాడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక దృఢత్వం

**రాష్ట్ర 4 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన**

**8 పథకాలతో 4 గోల్డ్, 4 కాంస్యంలతో సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు**

**క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం : సిరిసిల్ల**

సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4 వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 8 పతకాలు, 4 బంగారు, 4 కాంస్య పతకాలు సాధించడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే బుధవారంప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు.ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.లాన్ టెన్నిస్ విభాగంలో జిల్లా ఆర్మడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుకర్ కాంస్య పతకాన్ని సాధించారు.బ్యాట్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో డిసిర్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కాంస్య పతకాన్ని సాధించారు.టేబుల్ టెన్నిస్‌లో ఏ. ఆర్ఎస్ఐలు సత్యనారాయణ, ఆనంద్‌లు కాంస్య పథకాలను సాధించారు.కాయకింగ్‌లో ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ సతీష్ 500 మీటర్స్ సింగిల్, 500 మీటర్స్ డబుల్స్ , 200 మీటర్స్ సింగిల్‌లో బంగారు పతకాన్ని సాధించారు.కాయకింగ్‌లో ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ గంగరాజు 500 మీటర్స్ సింగిల్, 500 మీటర్స్ డబుల్స్‌లో బంగారు పథకాన్ని సాధించారు. ప్రతిభ చూపించిన వారిని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య పాల్గొన్నారు.

# సీట్ బెల్ట్ తప్పనిసరి

**ఎస్ఐ కె.కిరణ్ పాల్**




**వాస్తవం -ముప్కాల్**

అరివ్–అలీవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ఉదయం మండల కేంద్రంలో పోలీసులు ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ కె.కిరణ్ పాల్ పలు సూచనలు అందించారు. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్టు పెట్టుకోవాలని, హెర్ బ్యాగ్ ఉన్న కార్లతో ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. హెర్ బ్యాగ్ కల్గిన కారు వల్ల మన ప్రాణాలను సురక్షితంగా కాపాడుకోగలమన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై తొగర్ల సురేష్, వాహనదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు రెండో రోజు శిక్షణ



**వాస్తవం-ముప్కాల్**

ఈ మధ్య నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన శిక్షణ తరగతులు ఈ నెల 28 వరకు కొనసాగనున్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇట్టి శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. రెండో రోజు బుధవారం శిక్షణ కార్యక్రమంలో మండలం నుంచి ఆయా గ్రామాల సర్పంచులు ఇట్టి కార్యక్రమంకు హాజరయ్యారు. హాజరైన వారిలో ఏట్టెం మహేష్, దాసరి గంగాధర్, బర్కుంటా గంగాధర్, బర్కం గంగాధర్, బొమ్మెన లావణ్య, కొమ్ముల సాయవ్వ, నిమ్మల రాజమణి తదితరులు ఉన్నారు.జిల్లా కేంద్రంలోని న్యాక్ అకాడమీలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వార్డు సభ్యులకు సైతం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వార్డు సభ్యుల బాధ్యతలను తెలియపరిచారు. శిక్షణ అధికారిగా ముప్కాల్ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ యాదవ్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

**వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు**



**వాస్తవం : సిరిసిల్ల**

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తుసిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు.తమ డిమాండ్ల సాధన కోసం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోడం రమణ, మూషం రమేష్‌లు మాట్లాడుతూ.... మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారు, మరణించిన వారు మరియు అనారోగ్యం కారణంతో పని చేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్మికుల నిరసనపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు. అయితే కమిషనర్ ఇచ్చిన హామీ ప్రకారం నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కారం కాకుంటే, వారం తర్వాత పనులు బంద్ చేసి నిరవధిక సమ్మెకు దిగుతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్, సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు ఏల్పుల బాలయ్య, రాజయ్య, బాబా కిషన్, మమత, లక్ష్మి, యశోద, నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వరున్ని దర్శించిన టీవీ యాంకర్ సుమ



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల బుధవారం దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా సుమ శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.క్షేత్ర సంప్రదాయం ప్రకారం సుమ కోడె మొక్కును సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు సుమకు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి గౌరవించారు.సుమ రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. అభిమానులు సుమను చూసేందుకు ఆసక్తి కనబరిచారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను

# వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**



**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం  భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ....పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో ప్రతి సంవత్సరం ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల లోపల దాగి ఉన్న భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షల కు సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన, జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు శివ నాయకులు మహేష్, నవీన్, రాకేష్, సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## అవల్గా కొడిచీర రహదారి ధ్వంసం



**వాస్తవం : మద్నూర్:**
కామారెడ్డి జిల్లా మండలంలోని అవల్గా రోడ్లను కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో గ్రామాలకు రోడ్లు వేస్తున్నప్పటికీ కొందరి నిర్లక్ష్యంగా రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ఇందుకు నిదర్శనం ఈ చిత్రం. మద్నూర్ మండలం అవల్ గావ్ గ్రామం నుంచి కొడిచిర గ్రామానికి వెళ్లే మార్గంలో తారు రోడ్డు ను గుర్తు తెలియని దుండగులు ట్రాక్టర్ తో ధ్వంసం చేయడంతో రోడ్డు ధ్వంసం అయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో ఈ రోడ్డు ను ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో నిధులు మంజూరు కావడంతో రోడ్డు వేసిన విషయం విదితమే.

## పదవ తరగతి ప్రత్యేక తరగతుల తనిఖీ



**- మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**

**వాస్తవం: దౌల్తాబాద్ ఫిబ్రవరి 25:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణను మండల విద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గణిత సమస్యను పునరావృతం చేస్తూ సందేహాలను ఉపాధ్యాయుల సలహాలతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. మండలంలోని పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించి మండలానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శేషయ్య, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

### ఇంటర్ మొదటి రోజు

## పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, ఫిబ్రవరి-25:(జిల్లా ప్రతినిధి)**
జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు,హిందీ,ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (5419) మంది హాజరు కావాల్సి ఉండగా,(5271)మంది హాజరు కాగా, (148) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,తొలి రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## రాచర్ల, బొప్పాపూర్ గ్రామాల్లో

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట:**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల, బొప్పాపూర్ గ్రామాలలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో సత్తయ్య పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న గృహ వసతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బందరపు బాల్‌రెడ్డి, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, సర్పంచుల పోరా అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, హరిదాస్ నగర్ సర్పంచ్ చిర్రామ్ నాగరాజు, రాజన్నపేట సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, టౌన్ అధ్యక్షులు చిన్ని బాబు, ఏఎంసీ డైరెక్టర్లు మెండే శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లారెడ్డిపేట మరియు బొప్పాపూర్ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, గుగ్రపు రాములు, బుచ్చ గౌడ్, కొండాపురం శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

**పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**

**వాస్తవం : సంగారెడ్డి**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అక్కడ ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్‌ను, కనీస వసతులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, కేంద్రాల పరిసరాల్లో ఎవ్వరూ గుంపులుగా తిరగడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వించబడుతున్నందున, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదు అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రం అందజేత

**వాస్తవం: అందోల్**
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అందోల్ నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇల్లు జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో అవార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి పోచయ్య చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం ఎం మహేశ్వరి సురేష్‌లకు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఆశీస్సులతో అర్హులైన అందరికీ ఇండ్ల పట్టాలు మంజూరు చేస్తామని నిర్మించుకోదలచిన వారు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆమె వెంట వార్డ్ ఆఫీసర్ వర్షిని మాజీ కౌన్సిలర్ నాగరాజు (నాని) లక్ష్మణ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వాస్తవం : వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఓపెన్ జిమ్,26 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్, రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపనం చేశారు. నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి, రూ.12 లక్షలతో అంగన్ వాడీ భవన నిర్మాణం కోసం ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా మండల స్థాయి క్విజ్ పోటీలు



**వాస్తవం : చందుర్తి**

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్విజ్ పోటీలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించారు. ఈ పోటీలలో చందుర్తి, రుద్రంగి మండలాల పరిధిలోని వివిధ కాంప్లెక్స్ స్థాయిలలో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో నిలిచిన ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఓరగంటి వినయ్ కుమార్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.... ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో వైజ్ఞానిక స్పృహను పెంపొందించడానికి హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ వారు ముందుకొచ్చి ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విజేతలకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, సనుగుల, మూడపల్లి, రుద్రంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదు



**వాస్తవం : మంథని**

మంథని మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వస్తున్న వార్తలలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గుండ రాజు,తీగల సమ్మయ్య, పోలు శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బుధవారం మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని,ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని పోతరవేణి రాజయ్య,అట్టెం వినయ్, కొంతం శ్రీను,మోహన్,నాయిని సంతు ఆరోపించారు.

## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ మండల కమిటీ ఎన్నిక



**వాస్తవం : తిరుమలగిరి**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు జె విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో తిరుమలగిరి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండలం అధ్యక్షులుగా పోతరాజు సుదర్శన్, ఉపాధ్యక్షులు గా వెంకట్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా నీర్మాల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఆడెపు సత్యనారాయణ, కోశాధికారిగా మిర్యాల యాదగిరి, కడెం లింగయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా క మిటీ అధ్యక్షులు జె విద్యాసాగర్ రావు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించి నూతన మండల కమిటీని కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఇట్టి సమావేశానికి సూర్యాపేట జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి మద్ది ఉపేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఈదుల శంకరయ్య, ఈ సి మెంబర్ కాసర్ల సురేందర్ రెడ్డి, రౌతు లింగారావు, డివిజన్ అధ్యక్షులు గుంటకల్ల ముకుంద రెడ్డిలు హాజరయ్యారు.

## సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకపోవడంపై సబ్ కలెక్టర్కు వినతి



**వాస్తవం : కామారెడ్డి :**

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి బీర్కూరు సర్పంచ్ అరిగే ధర్మతేజ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈనెల 24న మంగళవారం బీర్కూర్ శివారులోని ప్రకాష్ రావు క్యాంపు నుంచి తెలంగాణ తిరుమల దేవస్థానం వరకు సుమారు 60 లక్షలతో చేపడు తున్న సిసి రోడ్డును ప్రారంభించారని దానికి కనీసం స్థానిక సర్పంచ్ అయిన నాకు ఎలాంటి సమాచారం అందించలేద న్నారు. గ్రామ శివారులో చేపడుతున్న పనులకు చుట్టుపక్కల సర్పంచ్లకు సమాచారం అందించి స్థానిక సర్పంచ్‌కి సమాచారం అందించకపోవడం పట్ల అవమానించినట్లు భావిస్తున్నాను మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారని తెలిపారు గ్రామ అభివృద్ధి పనులకు ప్రథమ పౌరుడైన సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకపోవడం సరికాద న్నారు ఈ విషయమై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులున్నారు.

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో**

## అండర్ డ్రైనేజ్. సిసి రోడ్లు ప్రారంభం



**వాస్తవం :మాడుగుల**

ఇర్విన్ గ్రామంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో డీఎంఎఫ్టీ నిధుల నుండి అండర్ డ్రైనేజ్. సీ సీ రోడ్డు ప్రారంభించిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదినీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భావాండ్లపల్లి కోటయ్య, ఉప సర్పంచ్ దళపతి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏసెంపి చైర్మన్ గుండె వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు యాదయ్య, పగడాల కొండయ్య, ఎరుకల శివకుమార్ గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ పల్లెటి రాములు, రాజమోనీ అర్పిత, నాయకులు ఎల్లయ్య , రహీం, పురుషోత్తం, శ్రీశైలం, గణేష్, బుచ్చయ్య, వెంకటయ్య, ధర్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి హైస్కూల్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన



**వాస్తవం : కాటారం**

కాటారం మండలంలోని స్థానిక మాంటిస్సోరి హైస్కూల్‌లో ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం గురించి వివరించారు. అలాగే పెరుగుతున్న సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంత అవసరమో కూడా వివరించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఎస్ఐ శ్రీనివాస్ సూచించారు.

## బేసిక్ కంప్యూటర్ స్కిల్స్‌పై సర్టిఫికెట్ కోర్స్



**వాస్తవం: హుస్నాబాద్ :**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు కంప్యూటర్‌లో బేసిక్స్ పైన సర్టిఫికెట్ కోర్స్ రెండవ బ్యాచ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ విజయగిరి భిక్షపతి తెలిపారు. ఈ కోర్సులో చేరుటకు ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న మరియు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో ఉంటున్న ఇతరులు ఎవరైనా ఆసక్తి ఉన్నట్లయితే అప్లై చేసు కోవచ్చని ,ఈ కోర్సుకు సంబంధించి కళాశాలలో ఉన్న ఆధు నాతన కంప్యూటర్ ల్యాబ్‌ను శిక్షణకు ఉపయోగిస్తామని చెప్పా రు.శిక్షణకు గాను రూ.400 ఫీజు కాగా, కోర్సు కాల పరిమితి రెండు నెలలు ఉంటుందని , కోర్సులో భాగంగా ఉచితంగా స్టడీ మెటీరియల్ మరియు కోర్సు పూర్తయ్యాక సర్టిఫికెట్ కూడా ఇ స్తామని తెలియజేశారు. ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వారి ఉపాధి అవకాశాలు మెరుగవుతా యని అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అప్లికేషన్ ఫారం, ఇతర వివరాలకు కోర్సు కన్వీనర్ డాక్టర్ వద్నాల చంద్రమౌళి సెల్ 8897402310లో కానీ ప్రత్య క్షంగా కాలేజీకి వచ్చి కానీ సంప్రదించగలరని,దరఖాస్తు చేయడానికి ఆఖరుతేది మార్చి 5 అని తెలిపారు.

## విద్యార్థుల అభ్యాస ప్రగతిని తెలిపేదే

# స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**




విద్యార్థులు తమ అభ్యాస ప్రగతిని నేరుగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వివరించేందుకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్ సి) దోహదపడుతుం దని నారాయణ పాఠశాలల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం నారాయణ హై స్కూల్ సీబీఎస్ఈ కిస్మత్పూర్ బ్రాంచ్ లో జరిగిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని బాధ్యతను పెంపొందించే అవకాశం ఇలాంటి కార్యక్రమాల ద్వారా లభిస్తుందని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఆవరణలో చేసిన ప్రాజెక్టుల నమూనాలను అందరికీ వివరించారు. రోబోటిక్స్, బ్రెయిన్ బూస్టర్ బుక్‌లను విద్యార్థులు స్వతహాగా, సృజనాత్మకంగా తయారు చేశారు. మ్యూజిక్, రైమ్ కార్నర్ నమూనాలు అందరిని అప్పట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె. సురేష్, ప్రైమరీ కోఆర్డినేటర్ తబిత, అకాడమిక్ డీన్ తులసి, వైస్ ప్రిన్సిపాల్ రమ్య, ఏవో మనోజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం,పాల్గొన్నారు.

## ఏసీబీ తనిఖీల్లో

# చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి-25(జిల్లా ప్రతినిధి)**

ఏసీబీ తనిఖీల్లో చిక్కిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధి కారి కే.అలివేణిను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవకత వకల గురించి సమాచారం అందుకున్న ఏసీబీ శాఖ ఫిబ్రవరి 24న ఆకస్మిక తనిఖీలు నిర్వహించిందని,ఆ తనీఖీలలో పట్టు బడిన పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కే.అలీవేణిను సస్పెండ్ చేస్తున్నామని,మండల వ్యవసాయ అధికారిపై క్రమ శిక్షణ చర్యలు విచారణ ముగిసేవరకు ఈ సస్పెన్షన్ కొన సాగుతుందని,సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని ఆ ఉత్తర్వులలో కలెక్టర్ తెలిపారు.

# పి యన్ టి కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సింగిరెడ్డి పద్మారెడ్డి విరాళం

**ఆలయ కమిటీ సభ్యులకు**

**1లక్ష 16 వేల రూపాయలు అందజేత**

**శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు**

**ప్రజలందరికీ ఉండాలని సింగిరెడ్డి ఆకాంక్ష**

**మేడిపల్లి : వాస్తవం :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పి యన్ టి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి 1లక్ష 16 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. విశాలమైన ఆవరణంలో అత్యంత అద్భుతంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బోడుప్పల్, పీర్జాదిగూడ ప్రజలకు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే పుణ్యం ఆయన ఆశీస్సులు పొందే అవకాశం కలుగుతుందని ఆకాంక్షిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విరాళం అందించి ఆలయ నిర్మాణంలో భాగ స్వామ్య



మైన సింగిరెడ్డి పద్మా రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను

# పరిశీలించిన మంత్రి



**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారిపై జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పరిశీలించారు.జాతీయ రహదారిపై నిర్మిస్తున్న డివైడర్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులకు, మంత్రి పలు సూచనలు చేశారు.పనులు నత్తడకన సాగుతున్న కారణంగా జాతీయ రహదారి పై అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డివైడర్ పూర్తయిన తర్వాత చెట్లు ,పూల మొక్కలు నాటాలని సూచించారు.దీంతో రోడ్డుపై పచ్చదనంతో పాటు ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.మంత్రి వెంట కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఖాలేద్‌కు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

**వాస్తవం : జూబ్లీహిల్స్**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని ప్రాంతాలలో రోడ్లు కుదించుకుపోవడం, గుంతలు ఏర్పడడం, సర్వసాధారణంగా మారింది. అధికారులు వచ్చి రోడ్డు వేస్తున్న మళ్లీ వర్షం నీటికి మొదటికే వస్తున్నాయి. విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్‌గూడా డివిజన్ నవోదయ కాలనీలోని రోడ్డు గుంతలుగా ఏర్పడింది ఆ ఏర్పడిన గుంతలు వల్ల నడుచుకుంటూ ఆ దారిలో ఉదయం స్కూల్‌కి వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు గాయాలు ఏర్పడిన సందర్భాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడిన సందర్భాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనం నుంచి కిందపడి దెబ్బలు తగిలించుకున్న ఘటనలు ఉన్నాయి. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న యువ నాయకుడు, అందరినీ కలుపుకొని పోయే, జూబ్లీహిల్స్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ( ఎలెక్టెడ్ ) ఖలేద్ ఈ సమస్య ను సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు తెలిపి వారి కిందిస్థాయి సిబ్బందిచే బుధవారం డాంబర్ ఉన్న వాహనాన్ని తెప్పించి దగ్గరుండి గుంతలను పూడిపించారు. ఈ సమస్యను తన సమస్యగా అనుకొని సంబంధిత అధికారులచే పరిష్కరించేలా తన వంతు కృషి చేశారు ఖాలేద్. ఈ సమస్య పరిష్కారం కావడం తో స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ప్రత్యేకంగా ఖాలేద్ కు వాస్తవం జూబ్లీహిల్స్ మీడియా ద్వారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్థానికులు. ఈ సందర్భంగా ఖాలేద్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఆశీస్సులతో నేను ముందుకు వెళుతున్నానని, ప్రజల సమస్యను కచ్చితంగా నా సమస్యగా భావిస్తు నేను సంబంధిత అధికారులకు నా దృష్టికి వచ్చిన స్థానిక సమస్యను తెలిపి పరిష్కరించేలా నా ప్రయత్నం ఉంటుందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోడ్డు పూడ్చివేత( సిబ్బందికి చెప్పి వారిచే పూర్తి చేయించిన సందర్భంగా ) నా సమక్షంలో జరిగిందని తెలిపారు.

# 6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ

## మొబైల్ యజమానులకు అందజేత



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన,చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే చేతుల మీదుగా బుధవారం సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్‌లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు.